కార్లపై పండుగ డిస్కౌంట్

3 లక్షల వరకు రాయితీ ఇస్తున్న సంస్థలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 26: పండుగ సీజన్‌పై గంపెడు ఆశలు పెట్టుకున్న ఆటోమొబైల్ సంస్థలకు నిరాశే ఎదురైంది. దసరా నుంచి దీపావళి పండుగ సీజన్‌లో ఈసారి అమ్మకాలు భారీ స్థాయిలో ఉంటాయని ఆశించిన సంస్థలకు కొనుగోలుదారులు పెద్ద షాకిచ్చారు. దీంతో తమవద్దవున్న స్టాక్స్‌ను వదిలించుకోవడానికి ఆటోమొబైల్ సంస్థలు ఏకంగా భారీ స్థాయిలో రాయితీలు ప్రకటించాయి. ప్రతియేటా పండుగ సీజన్‌లో అమ్మకాలు రెండంకెల వృద్ధిని నమోదు చేసుకున్న సంస్థలు.. ఈసారి మాత్రం సింగిల్ డిజిట్‌కు పరిమితం కావడంతో కస్టమర్లను ఆకట్టుకోవడానికి రూ.3 లక్షల వరకు డిస్కౌంట్‌ను ప్రకటించాయి. వీటిలో దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాలతోపాటు పలు విదేశీ సంస్థలు కూడా ఉన్నాయి. వీటి వివరాలు..

టాటా నెక్సాన్

దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన నెక్సాన్‌పై కూడా టాటా మోటర్స్ లక్ష రూపాయల వరకు రాయితీని ఇస్తున్నది. పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ, ఈవీ రకాల్లో లభించనున్న ఈ మాడల్‌పై రూ.16 వేల నుంచి రూ.లక్ష రూపాయల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. దీంతోపాటు మై23 మాడల్‌పై అదనంగా రూ.15 వేల డిస్కౌంట్ ఇస్తున్నది.

నిస్సాన్ మ్యాగ్నైట్

నిస్సాన్ మ్యాగ్నైట్‌పై రూ.1.25 లక్షల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. అమ్ముడిపోని ఇన్వెంటరీలను క్లీయర్ చేసుకోవడంలో భాగంగా ఈ ఎస్‌యూవీపై భారీగా రాయితీని కల్పిస్తున్నది సంస్థ. ప్రస్తుతం ఈ కారు రూ.6 లక్షల నుంచి రూ.10.66 లక్షల లోపు లభించనున్నది.

మారుతి గ్రాండ్ విటారా

కార్ల తయారీ దిగ్గజం మారుతి సుజుకీ మధ్యస్థాయి ఎస్‌యూవీ హైబ్రిడ్ మాడల్ గ్రాండ్ విటారాను రూ.1.28 లక్షల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది.

కియా సెల్టోస్

కొరియాకు చెందిన ఆటోమొబైల్ సంస్థ కియా..తన ఎస్‌యూవీ మాడల్ సెల్టోస్‌పై రూ.1.3 లక్షల వరకు రాయితీని ఇస్తున్నది. దీంట్లో నగదు రాయితీతోపాటు ఎక్స్చేంజ్ బోనస్, విడిభాగాలపై ప్యాకేజీ కల్పిస్తున్నది. ఈ కారు రూ.10.90 -20.34 లక్షల ధరల శ్రేణిలో లభిస్తున్నది.

సిట్రాయిన్ సీ3 ఎయిర్‌క్రాస్

సిట్రాయిన్ సీ3 ఎయిర్‌క్రాస్‌పై రూ.1.5 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది సదరు కంపెనీ. మాన్యువల్, ఆటోమేషన్ ట్రాన్స్‌మిషన్‌లో ఈ వాహనం లభిస్తున్నది.

టాటా సఫారి

టాటా మోటర్ తన మాడల్ సఫారిపై రూ.50 వేల నుంచి రూ.1.4 లక్షల వరకు డిస్కౌంట్‌ను కల్పిస్తున్నది. ఈ ఎస్‌యూవీ మాడల్ రూ.15.49-27.34 లక్షల ధరల శ్రేణిలో లభిస్తున్నది.

ఎంజీ హెక్టార్

హెక్టార్ మాడల్‌తో దేశీయ మార్కెట్లోకి అడుగుపెట్టిన ఎంజీ మోటర్..కస్టమర్లను ఆకట్టుకోవడానికి భారీ స్థాయిలో రాయితీ ఇస్తున్నది. అన్ని రకాల మాడళ్లపై రూ.2 లక్షల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. దీంతోపాటు గ్లోస్టర్ ఎస్‌యూవీపై రూ.6 లక్షల ధరను తగ్గించింది. దీంతో ధర రూ.38.80 లక్షల నుంచి రూ.43.16 లక్షలకు దిగొచ్చింది.

మారుతి జిమ్నీ

కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి జిమ్నీ మాడల్‌పై రూ.2.5 లక్షల వరకు డిస్కౌంట్‌ను ప్రకటించింది మారుతి సుజుకీ. ప్రస్తుతం ఈ కారు రూ.12.74 లక్షల నుంచి రూ.14.79 లక్షల మధ్యలో లభిస్తున్నది.

మహీంద్రా ఎక్స్‌యూవీ 400

మహీంద్రా తన తొలి ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ ఎక్స్‌యూవీ 400ని రూ.3 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది. 7.2 కిలోవాట్ల చార్జర్ కలిగిన మాడల్‌పై అత్యధికంగా రాయితీని ఇస్తున్నది.

అగార్ వుడ్.. ఆమ్దానీ పుల్

- సాగుకు ఆసక్తి చూపుతున్న రైతులు
- నాలుగేండ్లలో అధిక ఆదాయం
- ఈ ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్

హైదరాబాద్, అక్టోబర్ 26 (నమస్తే తెలంగాణ): సువాసనకు.. చక్కని ఆరోగ్యానికి.. గృహోపకరణ వస్తువులకు.. ఇలా ఎన్నో రకాలుగా ఉపయోగపడే 'అగార్ వుడ్' సాగుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. సాగుకు అనుకూలమైన వాతావరణం, అధిక ఆదాయం ఇచ్చేది కావడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో అన్నదాతలు ఈ పంట సాగును మొదలుపెడుతున్నారు. అటవీ, తోట పంటల సాగులో 'అగార్ వుడ్' రైతులకు సిరులు పండిస్తున్నది. ఇప్పటి వరకు తైవాన్, లావోస్, థాయ్‌లాండ్, మలేషియా, ఇండోనేషియా, సింగపూర్ వంటి దేశాల్లోనే ఈ చెట్లను సాగు చేస్తుండగా..తాజాగా తెలుగు రాష్ట్రాల్లోని రైతులు సైతం ఈ చెట్లను పెంచడానికి ముందుకొస్తున్నారు.

నాలుగేండ్లకే ఆదాయం..

సువాసనలు వెదజల్లే కలప వృక్షాలైన ఎర్రచందనం, శ్రీగంధం మాదిరే అగార్‌వుడ్. అయితే, ఆ చెట్లు ఆదాయం తెచ్చిపెట్టాలంటే దాదాపు 25 నుంచి 30ఏండ్ల పాటు ఎదురుచూడాలి. అదే అగార్‌వుడ్‌ని సాగుచేస్తే నాలుగేండ్లకే ఆదాయం కళ్లజూడొచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. ఒకసారి సాగుచేస్తే 40ఏండ్లపాటు పలు రకాలుగా ఈ చెట్టు ఆదాయం తెచ్చిపెడుతుంది. మిగితా చెట్లతో పోలిస్తే అగార్‌వుడ్ చెట్లకు చీడపీడల ప్రభావం ఉండదు. ఈ చెట్లు ఫంగస్‌ను ఆహారంగా మలుచుకొని బలంగా పెరుగుతుంది. నాటిన నాలుగేండ్లకు చెట్టు కాస్త లావు అయ్యాక కాండానికి రంధ్రాలు పెట్టి ఫంగస్‌ను ఎక్కిస్తారు. దీంతో కాండం లోపల రెజిన్ లాంటి పదార్థం విడుదలై కొన్ని రకాల రసాయనాలను విడుదల చేయడంతో అగార్‌వుడ్ సుగంధ భరితమవుతుంది. అనంతరం ఆ బెరడు తొలగించి సేకరించి చెక్కముక్కలను కిలోల చొప్పున విక్రయిస్తారు. ఒక చెట్టుకు ఆరునెలల్లో సుమారు మూడు కిలోల వరకు చెక్క ముక్కలు వస్తే కిలో ధర రూ.లక్ష నుంచి రూ.3లక్షల వరకూ ఉంటుంది.

అగార్‌వుడ్‌ను ఉపయోగించే ఉత్పత్తులు

- అగరబత్తీలు, ధూపం, అత్తరు తయారీ
- బీడ్స్‌గా దండలు, బ్రెస్‌లెట్లు
- మెడిసిన్, గ్రీన్ టీ పొడి
- గృహోపకరణాలు

నూనెకు డిమాండ్..

అగార్‌వుడ్ చెక్క ముక్కల్ని ప్రాసెస్ చేసి సేకరించే నూనెకు అరబ్ దేశాల్లో ఎంతో డిమాండ్ ఉంది. నాణ్యతను బట్టి లీటరు నూనె ధర రూ.30-70లక్షల వరకు ధర పలుకుతుంది.

జియో దివాళి ధమాకా

హైదరాబాద్, అక్టోబర్ 26: టెలికం దిగ్గజం జియో..దివాళి ధమాకా ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన చౌకైన 4జీ ఫీచర్ ఫోన్‌ను రూ.699కి తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. 4జీ నెట్‌వర్క్ పరిధిలోకి మరింత మంది యూజర్లను తీసుకురావాలనే ఉద్దేశంతో ఇటీవల విడుదల చేసిన ఫీచర్ ఫోన్లను దీపావళి పండుగను దృష్టిలో పెట్టుకొని భారీగా తగ్గించినట్లు పేర్కొంది. స్వల్ప కాలం మాత్రమే ఈ ఆఫర్ అందుబాటులో ఉండనున్నదని పేర్కొంది. ఈ ఫోన్‌తో పాటు నెలవారి ప్లాన్‌ను ఉచితంగా అందిస్తున్నది. ఈ ఆఫర్ కింద అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్‌తోపాటు 14జీబీ డాటా, 455 లైవ్ టీవీ చానెళ్లను తిలకించవచ్చును.

పెద్దాసుపత్రిని సందర్శించిన ట్రైనీ ఐపీఎస్‌లు

ఖమ్మం సిటీ, అక్టోబర్ 26 : జిల్లా సార్వజనీన ఆసుపత్రిని శనివారం ట్రైనీ ఐపీఎస్‌లు సందర్శించారు. దేశ నలుమూలల నుంచి వచ్చిన దాదాపు 25మంది ఐపీఎస్‌లు దవాఖానకు వచ్చి స్థానిక పరిస్థితులపై అధ్యయనం చేశారు. రోగులకు అందుతున్న వైద్యసేవలు, ఆరోగ్యశ్రీ అమలు విధానం, పలురకాల సర్జరీల గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. డయాలసిస్ వార్డుకు వెళ్లి అక్కడి పేషెంట్లను, డయాలసిస్ చేస్తున్న ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. అనంతరం మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్.కిరణ్‌కుమార్ అధ్యక్షతన, ఆయన చాంబర్‌లో పలు విభాగాల హెచ్‌ఓడీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు ఆసుపత్రి నిర్వహణ, వైద్యసేవలతోపాటు అన్నిరకాల కార్యకలాపాల గురించి తెలుసుకుని నోట్ చేసుకుని వెళ్లారు.

జిల్లా ప్రభుత్వాసుపత్రిలో పర్యటిస్తున్న ట్రైనీ ఐపీఎస్‌లు

ప్రజాభిప్రాయ సేకరణపై అవగాహన కల్పిస్తున్నాం..

బీసీ సంఘాల ప్రతినిధులతో మాట్లాడుతున్న జ్యోతి

జిల్లా బీసీ సంక్షేమాధికారి జ్యోతి

మామిళ్లగూడెం, అక్టోబర్ 26 : స్థానిక సంస్థల్లో వెనుకబాటుతనంపై నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం పట్ల అవగాహన కల్పిస్తున్నామని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జి.జ్యోతి తెలిపారు. శనివారం జిల్లా కార్యాలయంలో బీసీ, ఎంబీసీ కుల సంఘాల నాయకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో వెనుకబాటుతనం స్వభావం, ప్రభావాన్ని సమకాలిన క్షుణ్ణమైన అనుభవ పూర్వక విచారణ నిర్వహించడానికి ప్రభుత్వం ప్రత్యేక బీసీ కమిషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. బీసీ కమిషన్ నవంబర్ 5న ఖమ్మం కలెక్టరేట్‌లో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రజాభిప్రాయ సేకరణ చేస్తుందన్నారు. సమావేశంలో బీసీ సంఘం నాయకులు మామిడి వెంకటేశ్వర్లు, వీరమల్ల ఊర్మిల, లింగయ్య, విజయ్‌కుమార్, వెంకటరమణ, వెంకటరామయ్య, ఆకుల గాంధీ, సోమరాజు, షకీనా, డాక్టర్ కృష్ణారావు పాల్గొన్నారు.

ఆర్జేసీలో ఘనంగా స్వాగత వేడుకలు

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కళాశాల చైర్మన్ కృష్ణ, ప్రిన్సిపాల్

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 26 : ఖమ్మం నగరంలోని ఆర్జేసీ డిగ్రీ కళాశాలకు చెందిన ప్రథమ సంవత్సరం విద్యార్థుల స్వాగత వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా కొనసాగిస్తున్న విజయాల పరంపరను ప్రస్తుత విద్యాసంవత్సరానికి చెందిన విద్యార్థులు సైతం కొనసాగించాలని కోరారు. ప్రిన్సిపాల్ లింగయ్య, లక్ష్మీపతి, ఆంజనేయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

'భగీరథ' కార్మికుల నిరసన

ఏడు నెలల వేతనాలు చెల్లించాలని డిమాండ్

ముత్తారంలోని భగీరథ ప్లాంటు ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు

ముదిగొండ, అక్టోబర్ 26 : తమ పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మిషన్ భగీరథ కార్మికులు ముత్తారం గ్రామంలోని ప్లాంటు వద్ద శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ తాము విధులు సక్రమంగా విధులు నిర్వర్తిస్తున్నా ఏడు నెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు నెలనెలా వేతనాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. వెంటనే ప్రభుత్వం, కాంట్రాక్టర్ స్పందించి జీతాలతోపాటు పెండింగ్‌లో ఉన్న పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులు కూడా తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.

'మిస్ట్'లో విక్షిత్ భారత్‌పై సెమినార్

విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న ఆచార్య అజిత్

సత్తుపల్లిటౌన్, అక్టోబర్ 26: స్థానిక మదర్‌థెరిస్సా అటానమస్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం 'విక్షిత్ భారత్, అభివృద్ధి చెందుతున్న భారత దేశం' అనే అంశంపై బీటెక్, ఎంబీఏ విద్యార్థులకు లైఫ్‌టీచర్, వ్యక్తిత్వ వికాస నిపుణులు ఆచార్య అజిత్ ఆధ్వర్యంలో శనివారం సెమినార్ నిర్వహించారు. అజిత్ మాట్లాడుతూ దేశాభివృద్ధి, నాయకత్వం వైపు యువత ఆలోచన ఉండాలన్నారు. యువత ఎక్కువ శాతం మొబైల్‌ఫోన్‌కు అంకితమై చదువుల పట్ల వెనుకబడి పోతున్నారన్నారు. ప్రతి విద్యార్థిని ఇంజినీరింగ్ చదివి ప్రముఖ కంపెనీల్లో కొలువులు సాధించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. విక్షిత్‌భారత్‌లో భాగస్వాములై 2047 కల్లా భారత్‌ను అన్ని రంగాల్లో అగ్రగామిగా దేశంగా నిలబెట్టాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ, ఇంజినీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్‌హుస్సేన్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎంవీ రామచంద్రరావు, సీఎస్సీ విభాగం అధిపతి పీ మారేశ్వర రావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు



ఏరియ ప్రేక్షకుల కొరికపై
నేడే చూడండి
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 2.15,6.15
ఏషియన్ లక్ష్మీకళ సినీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్
11.30,2.30,6.30,9.30



నేడే చూడండి
దొంగ
70 - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.15,2.45,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
11.15,2.30,6.15,9.30





సంధ్య 35 - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మెగా - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00	స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00,2.00	ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘాట్ 11.15,6.15
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.00,6.15	తాళ్ళూరి - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15
పెన్నేషన్ 70 ఎ/సి - ఖైరతాబాద్	వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - తూప్రాన్
అంజలి - సికింద్రాబాద్ 11.00,9.00	11.00,2.00,6.00,9.00

AMB ఎఎంబి - గచ్చిబౌలి 10.45,4.40,7.20PM	Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 11.00,1.10,7.15PM
AAA ఎఎఎ - అమీర్‌పేట్ 10.30AM,7.15PM	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.00AM,8.20PM
అమర్ సినిమాస్ - నల్లగండ్ల 10.25,12.40,3.15,8.35	Cinepolis మధు - శాలిబండ 12.00,5.20PM
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 12.25,3.05,8.15	MOVIETIME ప్యారడైజ్ - అమీర్‌పేట్ 2.00,7.30PM
INOX బనాక్ - బంజారాహిల్స్ 2.15,10.40PM	MOVIETIME ప్రైమాల్ - సనత్‌నగర్ 2.00,1.00PM
INOX జి.ఎస్.ఎమ్ - మధీనగూడ 12.00,4.50,10.40PM	MOVIETIME ప్యారడైజ్ - గచ్చిబౌలి 2.00,7.30PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 11.00AM,10.40PM	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 1.20,7.35PM
INOX పత్వవెక్లిప్ మాల్ - కవాడిగూడ 2.15,10.40PM	LUXURY CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,AM,6.15PM
INOX అశోక ఎ/సి - వైజాగ్‌క్స్ 11.30AM,8.00PM	ASIAN CINE పీవీ మోల్ - ఉప్పల్ 10.40,4.35,10.30PM
PVR ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్ 7.55PM	ASIAN CINEMAS ఎం.జె.ఆర్ - నారపల్లి 1.25,4.40PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.55,8.00PM	GPI జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి 1.00PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 12.15,8.05PM	ASIAN ఏషియన్‌రాళిక - కాప్రా 10.40AM,4.25PM
PVR సెక్షస్ మాల్ - కూకట్‌పల్లి 5.10,10.40PM	ASIAN పీవీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.45AM,7.30PM
PVR గలేరియా - పంజాగుట్ట 7.20,10.10PM	మురళి సినిమాస్ - దిలసుఖ్‌నగర్ 11.30AM,7.40PM
PVR ఏవిఆర్ - ఎర్రమంజిల్ 11.15AM,8.15PM	మురళి సినిమాస్ - ఐడిఎల్ 4.30AM,10.20PM
PVR ఏవిఆర్ - మూసారంబాగ్ 2.00,7.55PM	మురళి సినిమాస్ - చందానగర్ 11.30AM,7.40PM
PVR ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి 11.10AM,7.55PM	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.00AM,7.20PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.10,8.05PM	లక్ష్మివరసింహ - మియాపూర్ 11.30AM,8.00PM
ATRIUM మాల్ -గచ్చిబౌలి 12.20,8.10PM	విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 11.00AM
PRISM మాల్ - గచ్చిబౌలి 11.15AM,8.00PM	పీవీమార్ట్ - ఆర్.సి.పురం 10.45AM,7.30PM
లులు మాల్ - కూకట్‌పల్లి 2.30AM,8.30PM	జెపి ఎ/సి - చందానగర్ 10.45AM,10.35PM
CCPL - మల్కాజ్‌గిరి 11.00AM,8.15PM	GLOBAL CINEMAS LLP

3D హిందీ వెర్షన్
రామకృష్ణ 35 - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15
తారకరామ - కాచిగూడ 11.15,2.15,6.00,9.00
Cinepolis మంత్రామాల్ ఎ/సి - అత్తాపూర్ 1.00,2.30,6.00,7.30,8.30,11.0,11.10
Cinepolis లూలూ ఎ/సి - కూకట్‌పల్లి 5.55PM
Cinepolis మధు - శాలిబండ 12.30,1.10,3.00,3.40,5.30,6.10,8.00,8.40,10.30,11.10PM
INOX MP - మధీనగూడ 10.10,4.05,10.00
INOX పత్వవెక్లిప్ మాల్ - కవాడిగూడ 4.20PM
AMB ఎఎంఆర్ ఎ/సి - మౌలాలి 3.45PM
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 10.45,5.20PM

2D హిందీ వెర్షన్
ఏషియన్ స్వప్న - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్ 11.00PM

2D తెలుగు వెర్షన్
గోకుల్ ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30
విజేత ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00PM
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00PM
GPR కూకట్‌పల్లి 11.00,4.45,7.45,10.30
MOVIETIME ప్రైమాల్ - సనత్‌నగర్ 11.00AM

3D ఇంగ్లీష్ వెర్షన్
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.15,6.15,9.15PM
శ్రీసాయిరామ్-మల్కాజిగిరి 6.30,9.45PM
AMB ఎఎంబి-గచ్చిబౌలి 10.20,12.45,3.10,4.55,5.35,8.00,10.00,10.25PM
AAA ఎఎఎ-అమీర్‌పేట్ 11.05,1.55,7.35,10.30PM
PRASADS ప్రసాద్ మల్టిప్లెక్స్ ఎ/సి - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.15,1.35,4.00,6.25,8.50,11.15PM
MULTIPLEX విజయలక్ష్మీ-ఎల్‌బినగర్ 11.30,1.45,7.30
MOVIETIME ప్లాటినమ్ ఎ/సి - అమీర్‌పేట్ 1.30PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 12.00,3.30,5.00,10.00
Cinepolis లులు మాల్-కూకట్‌పల్లి 12.00,2.30,5.00,7.30,10.00
Cinepolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్ 12.00,12.45,2.30,

5.00,5.45,7.30,10.00,10.45PM
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 12.00,1.00,2.30,5.00,7.30,10.00
లక్ష్మివరసింహ - మియాపూర్ 12.30,3.00,8.00,10.30
మురళి సినిమాస్ - చందానగర్ 5.00,7.30,10.00PM
మురళి సినిమాస్ - బాలానగర్ 5.00,7.30,10.00PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 7.30,10.00PM
మురళి సినిమాస్ - దిలసుఖ్‌నగర్ 12.00,2.30,7.30,10.00
INOX బనాక్ - బంజారాహిల్స్ 10.10,11.15,2.50,4.25,7.55,8.25,10.40,11.00
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 11.45,2.00,8.05,10.40
INOX అశోక - వైజాగ్‌క్స్ 12.20,2.55,5.30,8.05,10.40
INOX GSM - మధీనగూడ 11.20,2.40,4.30,9.40,10.40
INOX పత్వవెక్లిప్ మాల్ - కవాడిగూడ 11.10,1.45,6.55,9.30
AMB ఎఎంఆర్ ఎ/సి - మౌలాలి 10.00,11.00,12.45,2.00,5.00,6.30,8.00,9.15,11.00PM
MOVIETIME ప్లాటినమ్-గచ్చిబౌలి 10.00,12.30,2.30,3.00,5.30,8.00,10.30
పీవీమార్ట్ ఎ/సి - ఆర్.సి.పురం 1.40PM
ASIAN ఎంక్యూబ్- అత్తాపూర్ 11.00,1.45,4.40,7.3510.30
ఎం.జె.ఆర్ - నారపల్లి 11.00,10.30PM
ASIAN పీవీ స్క్వేర్ - ఉప్పల్ 7.50,10.40PM
ASIAN పీవీప్లానెట్ - కొంపల్లి 11.00,4.40,7.35,10.30
ASIAN రాధిక - కాప్రా 11.00,1.45,7.30,10.30
ASIAN శివగంగ - దిలసుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.00
PVR ఐనాక్స్ - హైటెక్ సిటీ 11.00,1.35,7.45,10.20
PVR సెక్షస్ మాల్ - కూకట్‌పల్లి 12.25,3.00,5.35,8.10,10.45
PVR గలేరియా - పంజాగుట్ట 10.05,12.10,2.45,5.20,7.55,10.30
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.40,2.15,4.50,7.25,10.00
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 12.10,2.45,7.55,10.30
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 11.15,12.40,3.15,5.50,8.25,11.00
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.35,11.25,2.00,4.35,7.10,9.45
PVR ప్రెస్టన్ - గచ్చిబౌలి 11.55,2.30,5.05,7.40,10.15PM
PVR సెంట్రల్ - పంజాగుట్ట 10.50,12.40,3.15,5.50,8.25,11.00
PVR ATRIUM - గచ్చిబౌలి 10.25,11.40,2.15,4.50,7.25,10.00
PVR PRISM - గచ్చిబౌలి 10.50,12.10,2.45,5.20,7.55,10.30
GPI జిపిఆర్-కూకట్‌పల్లి 10.45,1.45PM
అపర్ణ - నల్లగండ్ల 11.10,1.15,3.45,6.05,8.20,10.45

SONY PICTURES RELEASE THROUGH NVR CINEMA 9966963111

లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.45,6.30,9.45

PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 8.15PM	Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 5.25PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 2.00PM	Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 5.10PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.25,8.05PM	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 2.15PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 12.45,7.20PM	INOX బనాక్ - బంజారాహిల్స్ 11.30,7.50PM
PVR సెక్షస్ మాల్ - కూకట్‌పల్లి 10.30,2.10,8.00	INOX జి.ఎస్.ఎమ్ - మధీనగూడ 2.10,7.50PM
PVR గలేరియా - పంజాగుట్ట 2.05,11.00PM	INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 1.55PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.05,7.40PM	INOX పత్వవెక్లిప్ మాల్ - కూకట్‌పల్లి 1.15,7.30PM
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 1.00,7.35PM	INOX అశోక - వైజాగ్‌క్స్ 5.00,10.40PM
PVR ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి 2.00PM	మురళి సినిమాస్ - దిలసుఖ్‌నగర్ 3.40PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.50,8.00PM	మురళి సినిమాస్ - ఐడిఎల్ 1.00PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 1.55,7.35PM	మురళి సినిమాస్ - చందానగర్ 3.40PM
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 5.35PM	లక్ష్